# దేవుడిపై భక్తిని ప్రదర్శించే ఆ పెద్ద మనుషుల అసలు రూపాలు

## శివల జగన్నాధరావ్ కథ

## రథ చక్రాలు

ఊరు తెల్లని, చల్లని, చక్కని, చిక్కని వెన్నెల్లో మునిగీ తేలుతోంది. అంతచల్లగా, అంతచక్కగా, మనసులేని హేమంత విచారఝరిలో మునిగీ తేలుతోంది.

లంకంతమేడలో, కుడివైపు వున్న రెండో అంతస్థులో హేమంతగది, ఆ అర్ధరాత్రివేళ అమాయకుడి అంతరంగంలా స్తబ్దంగావుంది. సాయంత్రం జరిగిన గొడవ తాలూకు ఛాయలు, ఆ మేడలోని మనషుల్లో ఇద్దరిమీదే ఎక్కువగా వున్నాయి. హేమంత కాకుండా మరొక వ్యక్తి వుంది. ఆమె పేరు చంద్రకాంత.

చంద్రకాంత విరూపాక్షుడి రెండో భార్య. హేమంత మొదటి భార్య.

విరూపాక్షుడి ఒరలో, రః రెండుకత్తులూ ఎప్పుడూ ఇమడవు. అద్దం, అంతరంగాన్ని చెబుతుందని, చంద్రకాంత ఎదురుగా వున్న నిలువుటద్దం నిరూపించింది. పగ, ప్రతీకారం ఆ అద్దంలో బుసలు కొడుతున్నాయి. కసీ, ద్వేషం భగభగ జ్వలిస్తున్నాయి.

సాయంత్రం విరూపాక్షుడు, వూరిలో తనకి జరిగిన సన్మానంలో తనమెడలో వేసిన పెద్ద పువ్వులదండని, జాగ్రత్తగా ఇంటికి తీసుకువచ్చేడు. పెద్దమనిషిగా వూరిని వుద్ధరించేవాడిగా విరూపాక్షుడికి రెండు మాసాల కొకసారు ఇలాటి సన్మానాలు జరగడం పరిపాటే. పువ్వులదండ అభిమానానికి, ఆపేక్షకి, అనురాగానికి, ఆప్యాయతకి గుర్తుగా ఇస్తారు. తన అభిమానులు తనకి వేసిన దండని, విరూపాక్షుడు తన అభిమానించే వ్యక్తికి వేయడం రివాజు ఎప్పుడూనూ. చంద్రకాంత రాకముందు హేమంతకి వేసే



డు పూలదండని. తర్వాత చంద్రకాంతకి వేస్తున్నాడు.

ఆ సాయంత్రం అలాగే వేశాడు. హేమంత గబగబవెళ్ళి ఒక చేంతాడు తీసుకువచ్చింది.

విరూపాక్షుడి చేతిలో అదిపెట్టింది.

"ఏంటే, ఇదేంటే?" అన్నాడతను కోపంగా.

''చేంతాడు! వురితాడు! నాకువేయండి! '' అని చెప్పింది. ఆమె చెంప అదిరేట్టూ, ఛెళ్ళున కొట్టాడతను.

చంద్రకాంత మెడలో వున్న పెద్ద పువ్వులదండని చూసుకుని మురిసిపోతూ హేమంత చెంపదెబ్బ చూసి ''మంచి పనే అయింది! లేకపోతే నాతో నీకు సాపత్యం ఏమిటి?'' అంది.

ఆ దెబ్బ! ఆ మాటా హేమంత ఆగ్రహాన్ని, అసహనాన్ని పదింతలు చేసాయి. అంతే. మరుక్షణం చంద్రకాంత రెండుచెంపలూ పేలిపోయేయి. హేమంత కొట్టిన దెబ్బలతో గబగబ అక్కడినించీ వెళ్ళిపోయిందామె.

విరూపాక్షుడికి ఒక్క నిమిషంపాటు బుర్రగిర్రున తిరిగింది.

''సన్మానం'' ఇంత చికాకుని తెచ్చిపెడుతుందంటే, అసలు తను సన్మానమే చేయించుకునేవాడు కాదు!! వెధవదండ! వెధవ సన్మానం!!

అతను చంద్రకాంత చెంపలకి మందు రాస్తూ ''దెబ్బలు తగిలింది నీకు కాదు! నా మనసుకి! తెలిసిందా?'' అన్నాడు.

''చాల్లే! ఇలా మాట్లాడే నన్ను కరిగించేవు! కాపురానికి తీసుకువచ్చేవు! ఇదిగో! హేమంతని అసలు పెళ్ళెందుకు చేసుకున్నావు?''

''నేనేమీ కావాలనీ చేస్కోలేదే! ఆళ్ళ నాన్న, నాకు మేనమామగదే. బంధుత్వంతో బుర్ర బుద్ధీ తింటుపోసీ, దాన్నిచ్చేడు! నిన్ను మీనాన్న నాకివ్వకపోయినా, నేను తీసుకొచ్చేసేను! అందుకే ఎవరూ ఎవరికీ బలవంతంగా ఏదీ ఇవ్వకూడదు! మనిష్టంతో తీస్కునేదే మహాప్రసాదం!!''

ఆ గదిలోంచీ అవతలికి వెళ్ళిపోయిన హేమంత, కిటికీలోంచీ లోపలికి చూడడం గమనించింది చంద్రకాంత. గుండెలో నెప్పనీ, అక్కడ బట్టలు తీసీ, అమృతాంజనం రాయించుకుంది విరూపాక్షుడి చేత. ఏం చేస్తే హేమంత గుండె మండుతుందో మనసేడుస్తుందో చంద్రకాంతకి తెలుసు. చెంపలు మండుతున్నాయి చంద్రకాంతకి. ఏదో కసి, పగ రేగుతున్నాయి.

ఏదో జరగాలి! జరిగి తీరాలి!!

ఎవరో ఒకరే వుండాలీ మేడలో!!

ఇద్దరి మనసులూ ఆ తలంపుతోనే వున్నాయి. రాత్రి నెమ్మదిగా గడుస్తోంది. విరూపాక్షుడు గుర్రుపెట్టి మరీ నిద్రపోతున్నాడు! ఆ గదిలో చంద్రకాంత పక్కమీద, నిద్రపట్టక, అసహనంగా కదులుతోంది. దూరంగా దేవాలయంలోంచీ, గంటలు వినిపించేయి!! అంటే తెల్లవారుజాము!! నాలుగుగంటలైందన్నమాట!!

ఆ గంటలు హేమంత విన్నది, బావని తను మనసుపడి చేసుకుంది. నాన్న తన ఆశలకి మరింత వూపిరిపోసీ, బావనిచ్చి పెళ్ళిచేశాడు!! దేవాలయానికిద్దరూ వెళ్ళీ గంటలు కొట్టారెన్నిమార్లో! చంద్రకాంత వచ్చేక, బావలో గుడికి వెళ్ళడం అవలేదప్పే! వాళ్ళే వెళ్తున్నారు!! దేవుడి కూడా ఎందరో భార్యలుట! ఆయన కూడా బావలాగే దేవాంతకుడే!!

చంద్రకాంతా? తనా? ఎవరు? ఎవరో ఒకరే వుండాలీ మేడలో!! విరూపాక్షయ్య

పంచే, కండువా సవరించుకుని ముస్తాబయ్యి అవాళ ఘార్లోకి పెత్తనాల్కి బయలుదేరాడు. పాలేరు వచ్చాడు.

"బాబూ! రథోత్సవం దగ్గర పడ్తోంది" అని చెప్పాడు.

"ఏర్పాట్లు గొప్పగా సేయిద్దాంరా! రథం గొప్పగా అలంకరణ సేయ్యాల!"

"అలాగే బాబూ! బాబూ! నాకు ఒక్క సందేహావండీ!" అన్నాడు వాడు.

విరూపాక్షయ్య పెద్ద మనిషి ఏమరుపాటుతో చురుక్కున చూశాడు.

"ఏట్రా? చెప్పరా?" అడిగాడు.

"అదిగాదు బాబూ! జగన్నాథస్వామి సుభద్రమ్మతో రథం మీద ఎక్కి, వూరేగుతాదేటి బాబూ? ఆయమ్మప్ప సెల్లెలు గదండి. సుబ్బరంగా భార్యతో రథంమీద వూరేగలేదా?

క్రిష్ణుడేవోనండీ, జగన్నాథసామి అంటే?"

"అవున్రా! గోపాలక్రిష్ణుడే ఈ స్వామి!'

"అయితే, అంతమంది భార్యలున్నారు గదండీ?"

"ఇప్పుడాళ్ళందరికీ ఇడాకులిచ్చేసీ వుంటాడ్రా ఆయనా!"

"అయ్యో! అదేటండీ బాబూ?"

"మరేం చేస్తాడ్రా? ఆళ్ళు ఆయన్ని బతకనీయకపోతేనూ! పెళ్ళాల సంగతీ... నువ్వూ మొగుడివే గదరా? నీకు తెలవదట్రా?"

పాలేరు బుర్ర ఆడించీ "ఎందుకు తెలవదండీ? నా పెళ్ళాం నా బుర్ర రామకీర్తన పాడించేస్తాదండీ! కోకకొంటే, సినిమా అంటాదండీ! అదయితే మరోటంటాదండీ! దాని కోరికల్తో నేను కొండెక్కేస్తానే వోనండి!!" అన్నాడు.

"అవునా? అంచేతే, ఆయినా ఇడాకులిచ్చేసేడన్నమాట!! సుభద్రమ్మయితే అప్ప సెల్లెలు గనకా, అన్నదమ్ముడిని దేనికీ పీక్కు తినదు!!"

"దండాలండీ, విరూపాక్షయ్యగారూ!"



నలుగురు పెద్దలు నాలుగు వేపులనించీ వచ్చి కలిసేరు. నాలుగు వేపులనించీ దీకట్లు కూడా వచ్చి వాలేయి. రాత్రి ఏడుగంటలనించీ పదకొండుగంటలదాకా, ఆదిపర్వం, సభాపర్వం, అరణ్యాపర్వం... ఇలా భారతంలోని పర్వాలన్నీ వాళ్ళ మధ్య నడుస్తాయి. ఆదిపర్వం అంటే ఆరంభం, ముందుకీ. విందుకీ, సభాపర్వం అంటే సభలో నలుగురూ కూచోవడం. ఇక అరణ్యాపర్వం అంటే

వాళ్ళలో వాంఛలూ, కోరికలూ విజృంభించీ, వాళ్ళు జంతువులయ్యీ, వాళ్ళున్న స్థలం అరణ్యంగా మారిపోవడం.

గుర్నాథంగారు, దేవుడమ్మగారు, పోలిపిల్లిగారు, శేషాద్రిగారూ, విరూపాక్షయ్యగారూ ఆ వూరిని అయిదు సింహాలు అయ్యీ పరిపాలిస్తున్నాయి. ఎగస్పార్టీలు ఏనుగులు అయినా సరే, ఈ సింహాలు వాటికేమీ భయపడవు. ఎందుకంటే, సింహాలు కనుక. ఆ ఏనుగుల కుంభస్థలాల్ని చీల్చితిండానికి వురుకుతాయి, వుత్సాహపడతాయి.

"ఇయ్యాళ పాలేరు పెంటయ్య ఒక గొప్ప కబురు చెప్పేడయ్యా!" అన్నాడు విరూపాక్షయ్య.

మిగిలిన వాళ్ళు సీసాలు పక్కన పడేసీ, ఆ గొప్ప కబురేమిటో వినడానికి వుత్సాహపడ్డారు.

జగన్నాథస్వామి సుభద్రమ్మతో రథం మీద ఎక్కటం గురించీ పాలేరు చెప్పిన కబుర్లు వివరించారు విరూపాక్షయ్య.

"అద్దా!" అన్నాడు పోలిపిల్లి, తనకంత తెలుసునన్నట్టూ.

"దేవుణ్ని కామెంటుసెయ్యకూడదండీ! పెంటయ్య గాడికి కళ్ళుపోతాయనీ చెప్పలేకపోయేరా?" అన్నాడు గుర్నాథం.

"వుండండి బాబో! నాకు సెవులు పోకండావుంటే, ఆడికి కళ్ళు పోయినంతా!! ఇట్టాంటి మాటలెట్టా పుట్టుకొస్తున్నాయండీ?" అన్నాడు శేషాద్రి.

దేవుడమ్మగారు బట్టతల బరబరా గోక్కున్నాడు. ముక్కుకోపంగా నలుపుకున్నాడు. చెవిలో అగ్గిపుల్లపెట్టీ గిరగిరా తిప్పేడు. దగ్గొచ్చీ గట్టిగా దగ్గేడు. ఆయనకి ఇంట్లో మేనమామ కూతురు పెళ్ళాం కాకుండా, వాకిట్లో వావీ వరసాలేని వదినెలు వందమందో, ఎంతమందో వున్నారని, వూరంతా వుత్సాహంగా చెప్పుకునీ, పనులన్నీ మరిచిపోతారు. మరదలుపెళ్ళాం పేరు చిన్నారి. పేరుకే చిన్నారి కాని, పర్సనాల్టీకి పర్వతమే.

దేవుడమ్మకి వూర్లో హోటలుంది. ఇంకా బట్టల దుకాణం వుంది. ఆ రెండు ఆస్తులూ తరచుగా దివాళా తీసేస్తుండడానికి ముఖ్యకారణం చిన్నారే. ఆవిడ కడుపుకి ఎంత తిండీ చాలదు. ఒంటికి ఎన్ని బట్టలూ చాలవు. "నీ ఫొటోని ఎప్పుడు గోడకి తగిలించీ, దండవేస్తానో?! నీకు పెద్దకర్మ ఎప్పుడు చేయించుతానో?!" అని మనసులో అనుకుంటూ వుంటాడు దేవుడమ్మ. దేవుడమ్మ సన్నంగా, పొడవుగా, పెద్ద చువ్వలా వుంటాడు. పోయిన ఎన్నికలలో అతను కౌన్సిలరు పదవికి నిలబడ్డాడు గానీ, ఏమీ లాభంలేకపోయింది. "నువ్వు నిలబడితే నీ ఆడోల్ల దగ్గర నిలబడుగానీ, ఇటువంటి

వాట్లో నిలబడకు! నడుము విరిగిపోగల్దు'' అన్నారు ఎగస్ట్రార్డీ వాళ్ళు. అయినా ఈ సింహం గర్జించడం మానలేదు. దేవుడమ్మ వారానికేడు రోజుల్లో ఆదివారమే చిన్నారికాడ వుంటాడని, అతని ఇంటిలో తోటి పిల్లక్కూడా తెలుసు. తక్కిన ఆర్రోజులూ అయన వూరిమీదే. ఈ మధ్య అతను వంద కొబ్బరికాయలు కొని, గోతంలో జాగ్రత్తచేశాడు. "అన్నెందుకు? హోటలు కోసవా? కొబ్బరిచెట్నీకా?'' అనడిగింది చిన్నారి.

"ఆటి వ్యాసు నీకనవసరం" అని కసిరేడు దేవుడమ్మ.

"ఓహో? అంటే... ఆ కాయలన్నీ నీ సింగుసింగుల కోసవన్నమాట?''

"నోరుముయ్యేహే!''

చిన్నారికి అనుమానం కొండంత పెరిగిపోయీ, మొగుడిని పీక్కుతినసాగింది. కొబ్బరి కాయల గోతం ఇంటినించీ అతగాడు కదపలేదేమిటి? వూరోల్లకైతే ఈ సరికయ్యన్నీ తరిగిపోవాలే?!

"కొబ్బరి కాయల్తో ఆల్లందరికీ కొబ్బరిల వుజు చేయించీ పంచుతావా?''

దేవుడమ్మ చిన్నారిని పెద్దగా కసిరీ, ఇంట్లోంచీ వెళ్ళిపోయాడు. విరూపాక్షయ్య వివరించిన, జగన్నాథస్వామి, దేవుడమ్మ గుండెల్లో గుడికట్టుకునీ కూచున్నాడు. ఆయనకి దండం పెట్టుకునీ "నా మాట నమ్ముసామీ! నేను మనుషులకే మాట తప్పుతానుగానీ, నీక్కాదు!! నా ప్రార్థన ఆలకించు! నా కోరిక తీర్చు! నీకు మొక్కు చెల్లించుకుంటా!'' అని చెప్పుకున్నాడు దేవుడమ్మ.

"ఏటో? మనదేవుడు పలకడం నేదు!!'' అన్నాడు గుర్నాథం.

"ఏవుందిలే? చిన్నారి మళ్ళా పొగేసి వుంటుంది'' అన్నాడు విరూపాక్షయ్య నవ్వుతూ.

"పొగా? పొగెయ్యడవేటి?'' అనడిగాడు శేషాద్రి.

"పొమ్మనలేకా పొగేస్తాంటుందిలే ఆవిడ!!'' వాళ్ళందరూ ఆ మాటకి మందహాసం చేశారు. సింహాలకి లేడీస్ లేడికూనల్ని నాలుగింటిని సప్లయిచేసేడు పాలేరు ఆ రాత్రి. విడిదింట్లోకి పడుతోన్న వీధిదీపం



తెలివి

"ఒకసారి వేటలో ఏ ఆయుధమూ లేనప్పుడు సింహం ఎదురుపడింది'' చెప్పాడు భర్త.

"అమ్మో! అప్పుడేం చేశారు'' అడిగింది భార్య.

"చాలా తెలివిగా తప్పించుకున్నాను'' అన్నాడు భర్త.

"ఎలా'' అడిగింది భార్య.

"వెరీసింపుల్. ఆ బోను దాటి ప్రక్కనున్న మరో బోను దగ్గరికి నడిచాను'' చెప్పాడు భర్త.

జి. మీరా చంద్రశేఖర్ (తిరునల్వేలి)

వెలుతుర్లో, ఆ లేడీస్ లేళ్ళు ఎవరో, మందువిడివిడని కళ్ళతో చూసి చూసీ దేవుడమ్మ మైకం పూర్తిగా విడిపోయీ అరిచాడు. "రేయ్! ఇయ్యినాయిరోరేయ్!"

"వూర్కో! ఎందుకరుస్తావ్! మీవి మీకే నయివేద్యాలెట్టేను! పైవోల్లు ఎవరొస్తారు? ఆల్లంత సవగ్గున్నారనుకున్నావా? బాదుకా!"

అనుకున్నాడు పాలేరు.

గూటాల గుర్నాథం గుండె ఆగిపోయీ, మళ్ళా మొహమాటపడీ కొట్టుకుంది. తన పెళ్ళాంగానీ లేదు గదా? అనుకునీ వీర అనుమానంతో, విచ్చుకున్న కళ్ళతో చూసీ, "అమ్మయ్యా! కాదు కాదు!" అని శాంతి అయ్యాడు.

గుర్నాథం పెళ్ళాం సావిత్రిని లక్షరూపాయల కట్నంతో, ఇంకా లాంఛనాలతో సహా పెళ్ళిచేసుకున్నాడు.

"అంత డబ్బు పుచ్చుకున్నావేటి గుర్నాథవా? వ్యాపారానికా? వ్యవహారానికా?" అని స్నేహితులూ, బంధువులూ అడిగారు.

"మానాన్న నన్ను బళ్ళోకి ఎంత తోలినా, నాకు అక్షరమ్ముక్క అబ్బలేదనీ, ఆయన ఆస్తిలో నాకు అర్ధరూపాయి కూడా ఇవ్వననీ, అన్నయ్యలిద్దరికీ అదంతా ఇచ్చేసేడు!! మరింక నాకేది దారి? సావిత్రే గదా?"

"పాపం. ఆ పిల్లకి ఇనపడదుగదా? కనబడదుగదురా?"

"అందుకేనండీ, బాబూ, అంత కట్నమూ? ఇనబడకపోడానికే వో పాతికవేలూ! కనబడకపోవడానికేమో ఏభయ్ వేలూ! ఏటి? పాతికా, ఏ భయ్యీ కల్సి డెబ్బై అయిదువేలైనాయా? ఆ మిగిలిన పాతికవేలూనూ, దాని ఒంటిమీదున్న మశూచికం మచ్చలకన్నమాట?"

"అమ్మముండాకొడకా! గట్టోడివేర్నోయ్!!"

"గూటాల గుర్నాథమంటే, ఏటనుకున్నారండోయ్! అయినా అందరికీ ఇలాంటి ఛాన్సు ఒస్తాదేటండీ? సావిత్రి నాన్న మాకు దూరం సుట్టం కనకగానీ!"

సావిత్రితో కాపురం చెయ్యడానికి, అతను అంపశయ్య మీద వాలినట్టూ హడిలిపోతాడు. వెలపరించుకుంటాడు. అతనింట్లో అడుగుపెట్టే, ఆరేళ్ళుదాటుతోన్నా, ఆమెకి ఆ సౌఖ్యం అంటే ఏమిటో అణుమాత్రం అయినా తెలీదు. అక్కా, చెల్లీ, అన్నా, అమ్మా వచ్చీ, ఆమెని కదిపీ కుదుపుతారు. వాళ్ళ ప్రశ్నలకి, ఆమె సమాధానాలు కళ్ళనించీ కాలువలు మాత్రమే ప్రవహిస్తాయిగానీ జవాబివ్వలేవవి!

తన్లాంటి ఆడమనుషులింకెందరున్నారో లోకంలో? అనుకుందామె.

శేషాద్రి వూడిపోయిన గోచీని బిగించుకుని, వూర్లోకి పరిగెత్తాడు. మందు విడిపోయినంత కబురు చెవిలోపడ్డాది!

"పోలీసులు నీ కొడుకుని జెయిల్లో తోసేసేరు!" అని చావు కబురు చల్లగా చెప్పినట్టూ చెప్పాడు పాలేరొచ్చి.

"ఇది ఎన్నోమారు జెయిల్లో పడడం?" అని శేషాద్రి అంతరాత్మ అడిగింది" దొంగనా కొడుకు నా కొడుకై పుట్టేడు! ఇది నా ప్రారబ్ధం!" అని నెత్తి మొత్తుకున్నాడు శేషాద్రి.

అతను వెడుతూంటే ఆకాశంలో మ

బ్బులు ఫెళఫెళమంటూ పరిహాసం చేసేయి. వర్షం జల్లు "ఛీ ఛీ" అంటూ ముఖం మీద, ఒంటిమీదా విసురుగా కొట్టింది. ధనంజయరావని బియ్యంలో పసుపు కొమ్ముతో కొడుకు పేరు రాసేదు అలనాడు! వాడికి అక్షరాభ్యాసం చేయించిననాడే, పలక రెండు ముక్కలు చేసేశాడు వాడు! ధనంజయుడికి, ఈ తండ్రి అండవున్నది కనుక ధనం జేబులో వున్నాదిగానీ, శేషాద్రే లేకపోతే వాడు గుడ్డిగవ్వకి పనికిరాడు!! శేషాద్రి తన మేడని చూసుకుని నిట్టూర్చాడు. ఆ మేడని రెండుమేడలు చేస్తాడనీ, కొడుకు ప్రయోజకత్వాన్ని గురించీ ఆశపడ్డాడతను. కాని మేడ మీద అప్పుతెచ్చి తండ్రిని పెంకుటింటిలోకి పంపిస్తాడని అనుకోలేదు.

"అ" అనే అక్షరం వాడికి, "అప్పులు" అనే క్రియనేర్పింది!!

నాన్నపేరు చెప్పి వూరంతా అప్పులు చేసీ, ఆ డబ్బుతో పేకాడుకున్నాడు ధనంజయుడు! మూడంతస్థులమేడ మీద రెండువేల రూపాయల అద్దెలు నెలకి వచ్చేవి!! ఆ డబ్బుపోయింది!! పేకాట ఫ్రెండ్స్ శకుని మామలు అయీ, ధనంజయుడిని చాలా రకాలుగా భ్రష్టు పట్టించారు!! వాళ్ళతో కలబడీ, తను చావబోయీ, వాళ్ళని చంపబోయీ జెయిలుకెళ్ళాడు!!!

వ్యసనం మనిషి పాలిట దెయ్యం అయి పీక్కుతింటుంది!!


ఒక్కటే సంతానం అయీ ధనంజయుడు పుట్టేదుగాని, ఒక్కజన్మనీ దండగ చేసేశాడని విచారించాడు శేషాద్రి.

ఈమారు వాడిని తీసుకురాను బైటికి! ఎంతకాలం వుంటే అంతకాలం వుంచనీ!! అనుకున్నాడు. భార్య శోకాలుపెట్టింది. "తొమ్మిది నెలలు మోసేనండీ ఆ వెధవనీ!'' అంది.

"ఎందుకుమోసేవు? దండగ!"

"వాడిలా అవుతాడని నాకేం తెలుసండీ?" కొడుకుని తీసుకురాకపోతే బలవంతాన ఛస్తానని నూతిగట్టు ఎక్కి కూచుంటే, శేషాద్రి తిట్టుకుంటూ వెళ్ళి కొడుకుని తీసుకొచ్చాడు డబ్బుకట్టి.

ఇరుగూ పొరుగూ శేషాద్రిని ఒక విషయంలో ఎంతో అభినందించారు. "వాడికి



## జంతు ప్రపంచం

భూగ్రహంమీద ఉన్న జంతు సంపదలో 80 శాతం కీటకాలే!

మన మధ్యలో రెండువేల రకాల గబ్బిలాలు ఉన్నాయి. వాటిలో ఎక్కువ శాతం కీటకాల్ని తింటాయి.

ఖడ్గ మృగాలలో అతి మరుకైనది తెల్లరంగులో ఉంటుంది. దాని బరువు మూడున్నర టన్నులు ఉంటుంది. దాని ఖడ్గం పొడవు అయిదు మీటర్లు ఉంటుంది!

—జూపిటర్

పెళ్ళి చెయ్యకంటా, నువ్వు ఒక ఆడపిల్లకి మహోపకారం చేశావయ్యా!! అది వుపకార మే!! ఎంతమంధో తెలివితక్కువగా ఇక్కడే పొరబాటు చేస్తారు!'' పెళ్ళిచేస్తే వాళ్ళు మారిపోతారు! మార్పొస్తుందేవో'' అనుకునీ పెళ్ళిచేస్తారు! ఆ తర్వాత, ఆ పిల్లా, దానిపిల్లలూ వుసూరుమని ఏడుస్తుంటారు!! '' అన్నారు.

ధనంజయుడుకి డబ్బు అవసరంలాగే ఆడపిల్ల అవసరం కావాల్సి వచ్చింది.

తనకి పెళ్ళి చెయ్యడం లేదనీ, నాన్న మీదా, అమ్మమీద ఎగిరాడు. వాళ్ళు నోరు మూసుకోమని కసిరారు. ధనంజయుడు ఒక పిల్లని మాయమాటలు చెప్పీ, తీసుకువచ్చాడి ంటికి. చదువులేక, పెద్దవాళ్ళెవరూలేక గాలి లో కాయితంలా అక్కడా, ఇక్కడా పడివుం డే ఆ పిల్ల అతగాడి వలలోపడిపోయింది.

''మేం వాడికి పెళ్ళి చెయ్యకపోయినా, ఆ వెధవ వెధవపని చెయ్యక మానలేదు!! ఆ పిల్లకి మూడో మాసం అని చెబుతోంది! ఇప్పుడేవిటి చెయ్యడం?'' అని శేషాద్రి తన మిత్రుల్ని సలహా అడిగాడు.

''ఇది నీ పరువు ప్రతిష్ఠలకి సంబంధిం చిన విషయం!!''

''వాళ్ళిద్దరినీ దూరంగా ఎటయినా వెళ్ళి పొమ్మని చెప్పండి!!'' ''నీ ఇష్టం! ఆలోచిం చు!''

''ఆ పిల్లనీ, దాని సంతానాన్ని పోషించు! ఎలా వదిలేస్తావు?''

జగన్నాథస్వామి ఈ విషయంలో తనకి ఒక నిర్ణయాన్ని, ఒక దారిని చూపించితే, స్వామికి నూటాఏభయి కొబ్బరికాయలు కొడతానని మొక్కుకున్నాడు శేషాద్రి.

రథోత్సవం దగ్గరపడ్తోంది!! శేషాద్రికి ఏదారీ కనిపించడంలేదు. పోలిపిల్లిగారికి ఇటు వంటి బాదరబందీలు లేవు. అతనిది వేరే సమ స్య! వేరే కష్టం!

అతను తన బావమరిది అయిన భూపతి కి ఏడాదికిందట, పాతికవేల రూపాయలు అప్పుగా ఇచ్చాడు. భూపతికి రెండెకరాల పొలం వుందనీ, దానిమీద పంట అంతో ఇంతో బాగానే వస్తుందనీ, అతడు అడగ్గానే అంత డబ్బూ ఇచ్చాడు. ''బావా! నాది పెద్ద సంసారం! అయిదునాగు పిల్లలు పుట్టేశారు గబగబా! వాళ్ళ తిండి, వాళ్ళ బట్టలు, వాళ్ళ చదువులు ఖర్చులు, రోగాలు, మందులు! ఖర్చు భరించలేక పోతున్నాను! ఈ యేడాది ఖర్చు మరింత ఎక్కువ! పాతికవేలు ఇస్తే ఆడపిల్ల పెళ్ళి చేసుకుంటాను! కట్నమే పదిహేనువేలు! ఆ పైన పెళ్ళి ఖర్చుంది!'' అని చెప్పాడు భూపతి. పోలిపిల్లికి కొడుకులు లేరు. భూపతికీ కొడుకులు లేరు. ఇద్దరికీ ఆడపిల్లలే పుట్టారు. పోలిపిల్లి కూతుళ్ళిద్దరికీ వివాహాలు అవడం పెద్ద సమస్యకాదు. అతనికి ఏభయ్ ఎకరాల పొలం వుంది. పొగాకు. పత్తిలాంటి వ్యాపారపంటలు బంగా రం పంటలే అయినా పోలిపిల్లిని జమీందార్ని చేశాయి. భూపతికి పాతికవేల రూపాయలు వడ్డీ లేకుండా అప్పు ఇచ్చాడు.

పెళ్ళిచేశాడు భూపతి పెద్దపిల్లకి. అల్లు డు నాలుగుమాసాలు భార్యని వుంచుకొని, పుట్టింటికి పంపించేశాడు. స్కూటరు కొని మావగారిస్తేగానీ, భార్యని తన దగ్గరికి రావద్దని చెప్పేశాడు ఖచ్చితంగా. అంత

డబ్బు తన వద్ద లేదంటూ భూపతి లబోదిబోమన్నాడు. కూతుర్ని తీసుకుని వెళ్ళి బ్రతిమాలుకున్నాడు అల్లుణ్ణి ఏలుకో మని. అతగాడు కాపులా స్కూటరిస్తేనే తనింట్లో పెళ్ళాం వుంటుందని చెప్పేసి, తలుపుల కవతలే మావగారిని, భార్యని వుంచి, తలుపులేసేశాడు. భూపతి వెళ్ళీ పోలిపిల్లిని బ్రతిమాలేడు.

''ఏవిటే?! తలుపులు వేసేశాడా? మీ ఇద్దర్నీ బైటవుంచీ? వాడు మనిషా? జంతువా? వద్దు! ఆ వెధవని ఇంక బ్రతిమాలవద్దు! వాడివావు వాణ్ణే చావమను! నీ కూతురికి ఇంకో పెళ్ళి చేసేయ్!'' అన్నాడు పోలిపిల్లి.

''వద్దేను! మళ్ళీ పెళ్ళా? ఎవరు చేసుకుంటాడు? పెళ్ళంటే మాటలా? కట్నమో? ఖర్చో?'' అన్నాడు భూపతి.?

''అయితే దాన్ని చదివించు బావా! ఏదో వుద్యోగం చేసుకునీ దాని బ్రతుకది బ్రతుకుతుంది!''

''మగవాళ్ళకే వుద్యోగాలు దొరకడంలేదు బావా!...''

''ఛఛ! శల్య సారథ్యం మాటలాడకు! అవునుగానీ, నా పెద్ద కూతురికీ ఒక సంబంధం ఒచ్చిందోయ్! అల్లుడు ఎమ్మే ఫస్టుట! వుద్యోగం మంచిదిట! కట్నం ఏభయ్ వేలంటున్నారు వాళ్ళు! నీకిచ్చిన పాతికవేలూ ఇచ్చేస్తే, నా కూతురి వివాహానికి నాకొంత సుళువు అవుతుంది!! ఏం?'' అన్నాడు పోలిపిల్లి.

''క్షమించు బావా! ఇప్పుడప్పుడే ఇవ్వలేను! ఖర్చులు ఎక్కువగా వున్నాయి! కొంతకాలం ఆగు!'' అని చెప్పాడు భూపతి.

పోలిపిల్లికి అనుకోకుండా పంటనష్టం వచ్చింది. గాలీవానా వచ్చి, వరదలొచ్చిపడీ, పంటనాశనం అయిపోయింది. మొక్క మొదట్లోనే చచ్చింది. బ్యాంకులో డబ్బు మరెవరికో చక్రవడ్డీలకిస్తే, వాళ్ళు ఇదిగో, అదిగో అంటూ తిప్పడమేగానీ, ఇవ్వడంలేదు. వున్నవాడి కష్టాలు వున్నవాడివి! అనుకుని విచారించాడు.



భూపతిని తొందరపెట్టాడు. ఆ సంబం ధం మధ్యవర్తి ఏభ య్వేలకి కుదిర్చి ముహూర్తం పంతులుగారి చేత పెట్టించేశా డు కూడా. అది దాటిపోతే, మరో మంచి సంబంధం అలాంటిది రాదేమోననీ, పోలిపిల్లి భయం!

బావ మరుదులిద్దరికీ, పాతికవేల రూపా యల గురించీ పెద్ద యుద్ధం జరిగింది. ఏడాది పూర్తవుతోన్నా భూపతి ఆ డబ్బివ్వక పోవడం, పోలిపిల్లికి ఒళ్ళుమంటగా వుంది. మధ్యవర్తి ఆ మంచి సంబంధాన్ని, మాట చాతుర్యంతో ఆపి వుంచేడు!! పోలిపిల్లి చెల్లెలని కూడా చూడకుండా, "నీ మెళ్ళో పుస్తెలు అమ్మేసీ, నా డబ్బు ఇచ్చెయ్యండి!! నీ కూతురిచేతికున్న ఆ జతగాజులు కూడా! ! నీ చెవుల దుద్దులూనూ!! నేను పూర్కోని ఒక!!" అన్నాడు.

"నా అల్లుణ్ణి ఆ రోజు నువ్వు తిట్టేవు! ఇవాళ నువ్వేం చేస్తున్నావు? వాడికి నువ్వు తీసిపోలేదు!" అన్నాడు భూపతి కోపంగా.

"ఎవరెలా ఛస్తే నాకేం? నా కూతురి సుఖం నాకు ముఖ్యం!" అన్నాడు పోలిపిల్లి.

వాళ్ళ తగువంతా చూసింది, విన్నాది అతని కూతురు.

"నాన్నా! నాకు పెళ్ళివద్దు! అంతకట్నం ఇవ్వక్కర్లేదు! ఏమో! మీ తగువులేమిటిగానీ , తర్వాత విషయాలేవీ ఆలోచించడంలేదు!! అక్కయ్యలాగే నా మొగుడు కూడా నిన్ను పీక్కుతినడనీ, ఏవిటి గ్యారంటీ!! కారు ఇవ్వకపోతేగానీ, నన్ను ఇంట్లోకి రానివ్వనం టే?" అంది! పోలిపిల్లి కూతురిమాట వినలేదు.

భూపతి భార్యదీ, కూతురిదీ వస్తువులు అమ్మి, అతడి డబ్బు ఇచ్చేశాడు. పాతికవేల రూపాయలకీ ఏడువందల రూపాయలు త క్కువ అయినాయి. ఆ ఏడువందలూ తర్వాత ఇచ్చేస్తానని చెప్పాడు భూపతి.

ఇదంతా జరిగిన మూడోనాడు— మొగ పెళ్ళివారి నించీ, పోలిపిల్లికి ఒక ఇన్లాండు కవరొచ్చింది!

"మీ అమ్మాయి అనగా పెళ్ళికూతురు మాకు అంటే వరుడి పేర్న ఒక వుత్తరం వ్రాసింది!! కట్నం తీసుకునే వాళ్ళంటే, డిమాండ్ చేసేవారంటే ఆమెకి "అసహ్యం వెలపరం, చికాకు" అని వ్రాసింది!!" ఏభయ్వేల రూపాయలకి రూపాయి కూడా తగ్గననే మీ దరిద్రపు, ముష్టి తీర్మానానికి నేను చాలా చాలా బాధపడ్తున్నాను" అంది!! మీకు గుడ్బై!! అని వుత్తరం వ్రాసింది అని వియ్యంకుడు రాశారు.

అది చూసి పోలిపిల్లి శివతాండవంచేసా డు. కూతుర్ని తిట్టాడు. "ఏదీ అది? దాన్ని చంపేసీ, దాని శవానికి పెళ్ళిచేస్తానని ఎగిరా డు. కూతురికోసం ఇల్లూ, వాకిలీ గాలించేరు చరూ. నూతులూ, గోతులూ కూడా వెతికేరు.

కూతురి పెట్టెలో పైన ఒక కాయితం దొరికింది.

"వెతకవద్దు! చాలా దూరంగా వెళ్ళిపో తున్నాను! ఫొటోలూ, పేపర్లూ అవీ దండగ!! నాకు పెళ్ళిమీద కోరిక చచ్చిపోయి ంది! పెళ్ళాడీ, శవంలా బతకడం నాకు అసయ్యం!! మొగాడంటే నాకు పడదు కనుక, నా కేరక్టరు మీద మీరు నమ్మకంతో

బ్రతకొచ్చు!! బై!''

పోలిపిల్లి కీనాటికీ, కూతురింకా వస్తుందనే ఆశ పోలేదు. జగన్నాథస్వామివారికి నూరుకొబ్బరికాయలు కొడతాననీ, కూతురొస్తే మొక్కాడు. రథోత్సవం రేపే!!!

* * *

కేకలూ, డాన్సులూ!! రంగులు ఒళ్ళంతా పూసుకునీ కుర్రాళ్ళు తెయ్యిమంటూ గెంతులేస్తున్నారు రథం ముందర!!

బ్యాండుమేళం మధురంగా వాయిస్తున్నారు!!

బాణాసంచా కళ్ళకి ఇంపుగా కాల్తోంది!!

జనం జనం! వీధులన్నీ నిండిపోయి వున్నారు జనం! అందరి చేతుల్లోని కొబ్బరికాయలే!

''అదిగో రథం వస్తోందొస్తోంది'' అని అరుస్తున్నారు

''ఏదీ ఏదీ?'' అంటూ ఇళ్ళలోంచీ వచ్చేసీ, గుమ్మాల్లో నిలబడీ ఆత్రంగా చూస్తున్నారు.

శేషాద్రి రథంతో నడుస్తున్నాడు. ధనంజయుడికి తెలీకుండా, ఆ పిల్లని, కడుపుతో వున్నా సరే! చాలా దూరానికి పంపించివేశాడు. తన మనుషుల సాయంతో!! లేకపోతే... అదా తన కోడలు? ఎంత అప్రదిష్ట!!? దానికి మత్తు మందిచ్చి మరీ తోలేసేడు! కొడుకు ఆ సమయంలో లేకపోవడం తన అదృష్టమే!

టకటకా కాయలు కొట్టేడు శేషాద్రి స్వామివారికి. గుర్నాధం రథంతోబాటు నడిచి వెళ్ళడాన్ని, సావిత్రి అంతలేసి కళ్ళుండీ కూడా చూడలేకపోతోంది. చెవులుండీ కూడా వినలేకపోతోంది. ఎవరో రథోత్సవం గురించి సంజ్ఞలుచేసీ వివరిస్తే ''అలాగా?'' అనుకుని, ఇంటిముందర నిల్చుండి ''స్వామీ! నా లోపాల్ని బాగుచెయ్! నా బతుకు బాగుచెయ్'' అనుకుంది. గుర్నాధం గుమ్మంలోవున్న సావిత్రిని గుర్రుగా చూశాడు. ఒక్క కొబ్బరికాయ కూడా కొట్టలేదతను.



బాధ

ప్రియుడికి ఉత్తరం రాసింది ప్రేయసి

''డియర్! మా నాన్నకి ట్రాన్స్‌ఫర్ కావడంతో మేము ఊరెళ్ళిపోతున్నాం. నన్ను మర్చిపో ప్లీజ్... బాధ పడొద్దు'' అని.

''బాధ పడవద్దని ఎంత తేలికగా రాశావు. నిన్ను కనీసం... ఒక ముద్దన్నా పెట్టుకోకుండా కోల్పోతున్నానే అనే బాధ మాత్రం వుంది''? అని జవాబు రాశాడు ప్రియుడు.

గోలి శ్రీనివాస్ (అనకాపల్లి)

రథ చక్రాలు తాపీగా, బరువు బరువుగా సావిత్రి గుండె బరువులా దొర్లుతూ వస్తున్నాయి. అన్యాయాలకి, అక్రమాలకీ స్పందిస్తూ, పరితపిస్తూ కదులుతూ వస్తున్నాయి.

ఫట్‌ఫటా మంటూ కాయలు కొట్టేస్తున్నాడు దేవుడమ్మ. కొడ్తూంటే అతడి గుండెల్లో ఏదో కలుక్కుమంది.

చిన్నారి కళేబరం కళ్ళముందర నించునీ మతిపోగొడుతున్నట్టుంది. ఆమె కడుపులో ఎలుకలమందు, ఇప్పుడతడి మనసులో కళవెళపెడ్తోంది. "క్షమించు! అంతకంటే ఇంకో మార్గంలేదు నాకు!! ఇది నూరోకాయ! నా మొక్కు చెల్లించుకున్నాను స్వామి!"

రథం బరువుగా దొర్లుతూ వెళ్ళింది. అంతంత కళ్ళు అందరి పాపాల్నీ, పుణ్యాల్నీ, బాధల్నీ, బరువుల్నీ చూస్తు ముందుముందుకి సాగిపోతున్నాయి. పోలిపల్లి అడుగులేస్తున్నాడు. అతడి ముఖం కళాహీనంగా వుంది, కూతురు రాలేదు! దాని జాడలేదు! అథొస్తే తన మొక్కు చెల్లించుకుందామనుకున్నాడు!!

"స్వామీ! అదెక్కడున్నా సరే! దాన్ని సుఖంగా సంతోషంగా వుంచు!!" అని ప్రార్థించాడు.

రథం అతడి ప్రార్థనని మన్నిస్తున్నట్టూ నింపాదిగా ముందుకి కదిలింది. విరూపాక్షుడు రథంతో నడవటాన్ని మేడమీంచి హేమంత చూస్తోంది. స్వామి విగ్రహాన్ని చూసీ కళ్ళు గప్పున మూసుకుంది.; పొద్దుటనించీ భర్తతోసహా మేడలో అంతా రథోత్సవం రంధిలోపడీ, బయటే వుండడం, ఆమె పథకం నెరవేరడానికి సాయపడింది. లోపల గదిలో చంద్రకాంత! ముఖమ్మీద తలగడ నొక్కేసీ, వూపిరి ఆడనీయకుండా.. . కాస్సేపు కాళ్ళు కొట్టుకునీ!! ఎవరో ఒకరే! తనొక్కతే!!! ○

రథచక్రాలు హేమంత గుండెల్లోంచీ బరువుగా, భయపెడుతూ, దొర్లుతూ, కదిలిపోతున్నాయ్...



డిజైన్: కె.కృష్ణకుమారి (ఖమ్మం)